


**వేకువ** తీరిగ్గా గడుస్తూ ఉంది. పడుచు చీకటి మసకదేలింది. వేగుచుక్క వెలుగులో తల్లుల ఒడుల్లో సందడిచేస్తూ మంచీ చెడ్డా నేర్చుకొంటున్నాయి పక్షికూనలు. గాలిగతిని మార్చుకొన్నది. లోకం మేలుకొంటూ ఉంది.

నడి మంచంలో కూర్చొని కిటికీగుండా బయటకు చూస్తున్నాడు శేఖరం. ఆరోజుకూడా ఆలోచనలు ముంచెత్తాయి. కోడి కూతతో లేవడం, గంటల తరబడి కిటికీ దగ్గర కూర్చోవడం నిత్యకృత్యమై పోయింది. ఆనందపు తరగల మధ్య ఆశాసౌధాలలో విహరిస్తూంటే మరో ప్రపంచమే అక్కర్లేదు. మనసు దోచిన 'ఆమె' మూర్తిని తలుచుకొంటూ, మాటలను మననం చేసికొంటూ, సన్నివేశాలను నెమరు వేసుకొంటూ రోజులను నిమిషాల్లా నెట్టేయ గలడు.

శూన్యంలోకి చూస్తున్నా శేఖరం చూపులు దేన్నో వెదకుతున్నాయి. హృదయం నిండా మమతలు దొంతర్లు పెట్టాయి. ఎందరో కాంక్షించి, కలలుగని, పరితపించి తుదకు విరమించుకొన్న కళ్యాణి తన్నాదరించింది. చక్కదనం, సౌకుమార్యం కరగిపోసిన అందాల దిమ్మ. పసిడిచాయల్లో కొత్త తలపుల్లో మిలమిల్లాడే వలపుల కలికిని తన వలలో వేసుకొన్నందుకు ఎంతో గర్వపడ్డాడు.

ఆలోచిస్తున్న మనసు అందెల చప్పుడు విని త్రుళ్లిపడింది. వీధి తలుపు తోసుకొని అడుగులో అడుగు వేసుకొంటూ అంటీఅంటని వెలుగులో బావి దగ్గరికొచ్చింది కళ్యాణి.

"మసక చీకట్లోకూడా మెరసిపోతున్నారు! ఏవేళప్పుడు లేచారో యీవేళకోసం?"

ఆలోచించుకొన్నమాట లందించాడు శేఖరం. విచ్చుకొన్న సుప్రభాతం చెవిని వేసుకొన్నది కళ్యాణి.

"ఆరోజీరోజనకుండా అంత పెద్ద బిందేసి తోడితోడి మా బావి వట్టిపోతూ వుంది. నీళ్లకని రావడం పూలు కోసుకుపోవడం.... తుంచిన వాటిని సిగలో తురుముకుంటే బావుండును. కూర్చి వాటిని కోరినవాళ్ల కందివ్వడం—"

జవాబు చెప్పటానికి సిగ్గు అంగీకరించలేదు. పారలిపోతున్న చిరునవ్వును మునిపెదాలతో నొక్కి పట్టింది కళ్యాణి. శేఖరం మాటలు వలపు చినుకులై చక్కిలిగింతలు పెట్టాయి. మూతికి తాడు బిగించి బావిలోకి వదిలింది బిందెను.

"అందరూ వస్తే నీరు దొరకదనా పెందరాళే వస్తావు?"

"నీరు దొరకదని కాదు. ఊరు వాపో

*ఇవ్వడం కష్టమా, తీసుకొనడమా? కొంచెడు ఇవ్వడమే ఎరుగుదురు. ఉత్తములు. సందేహంలేదు. ఇచ్చిన దానిని తిరిగి పరిగ్రహించనూలేరు.*

---

తుందని—" బావిలోని తన బొమ్మకేసి చూస్తూ అందికళ్యాణి.

కిటికీలో దోబూచులు మాని ఒక్క అంగలో బావి దగ్గరికొచ్చాడు శేఖరం. పిల్లగాలికి తూగాడే పైటను పట్టుకొని తల ముందుకు వంచి ముఖంలోకి క్రీగంట చూస్తూ, "మాటలను భావాలతో పులిమి వాడడం ఏ పుస్తకంలోంచి చదువుకొన్నావు?" అన్నాడు.

"చదువుకోవడం లేదు. నేర్చుకొన్నాను! పల్లెటూరి చాలుపోవాలని పట్నాల చదువు నేర్పారుగా! రోజుకొక 'క్రొత్త' నేర్చుకొని పూటకు పదిసార్లు కాపీ రాస్తున్నాను."

శేఖరం మనసు మోజుపడింది. మమకారం మాటలను కమ్మేసింది. రెండు చేతులతో భుజాలుపట్టి దగ్గరకు తీసుకొన్నాడు. ఏదో చెప్పాలని ఎంతగానో ప్రయత్నించి ఊరకుండి పొయ్యాయి శేఖరం నేత్రాలు. కళ్యాణి పెదవుల మీద చిరునవ్వు జీరాడింది. నీటిమీద విచ్చిన పద్మనయనాలు బిందె కదలికతో మూసి పొయ్యాయి.

"రోజులు గడుస్తున్నా, స్పర్శ పాతదైనా యింకా కలవరం పోలేదేం?" చెవిలో మల్లెలు జల్లాడు.

"స్పర్శ పాతబడుతున్నా వయసు కొత్తదేగా! రోజులు జరిగేకొద్దీ మోజులు పెరుగుతాయిగాని తరుగుతాయా?"

రెండు కంఠాలూ కిలకిలమన్నాయి. నాలుగు చేతులూ బావిలోని బరువును వెలుపలికి లాగాయి. అడుగు తుడిచి బిందెను చంకనేసుకొంది కళ్యాణి. జాజిపూలు కోసి పైటలో సర్ది, నీపున్న జడను ముందుకు తోశాడు శేఖరం. నేలను వదిలి అతన్ని చుట్టుముట్టా యామె చూపులు. మూర్తిని నిండుగా నింపుకొన్నాయి. ఆశలు ద్యోతకమై ఆనందాన్ని క్రుమ్మరించాయి.

బలవంతంగా సాగిపోయింది కళ్యాణి. మనిషి యింటికి చేరినా మనసుమాత్రం శేఖరం ఒడిలో దాగిపోయింది. అతనంటే ఎందుకో తనకంత మమకారం? మాట వినిపించినా, మూర్తి కనిపించినా పున్నమినాటి సముద్రంలాగా ఉప్పొంగి ఉరకలు వేస్తుంది తన హృదయం. సాయం సంజలో — రాధామాధవం దగ్గర — తొలిసారిగా శేఖరానికి తన మనసు చిక్కినవాటినుంచి క్రొత్త కోణాల్లో సాగుతూ ఉంది జీవితం. నిమిష నిమిషానికొక క్రొత్త ఊహ. మనసుతోపాటు మనిషినికూడా ముహూర్తంజూసి బంధిస్తా నన్నాడు. ఆ బంధం అనుబంధమై, ఆశలకు రూపాలేర్పడుతాయి. తెగడేవాళ్లంతా దీవిస్తారు. చదువుకొన్నవాడూ, సభ్యత తెలిసినవాడూ— హాయిని పండించుకొంటూ పది కాలాలపాటు చిలకా గోరెంకల్లా జీవించవచ్చు.

బుగ్గమీద అక్కవేసిన చిటికెతో ఆలోచనల గుంపు చెదరిపోయింది.


"ప్రక్కనున్న అక్కనుకూడా చూడనివ్వకుండా దక్కించుకొన్న మొనగాడెవడో! చిరుబుగ్గలమీద సిగ్గు గూడుపెట్టి ఎర్రగా ఎలా కనిపిస్తుందో చూడు!"

నందివర్ధనం ఫక్కుమంది. చేతిలో చెరగు — చెరగులో మోము — దోసిలినిండా నవ్వులు.

ముంగురులు సవరిస్తూ చిక్కని కంఠంతో సాదరంగా అన్నది మీనాక్షి: "పిచ్చిపిల్లా! వయసులో నీమనసేమి కోరుకొంటుందో నాకు తెలుసు. నచ్చి నీవెవరికి మనసిచ్చావో నేనెరుగుదును. మనసెంత సున్నితమో తలపెట్టిన కార్యమంత కఠినమైనది. నియోగి బిడ్డవు. అలవాట్లూ, ఆచారాలూ ఆదినుండీ వేరు. చాటు మాటుగా పెరిగిన ఆకు చాటు పిందెవు. కన్నవారిని, పున్నవూరును కాదని కాని సీమల్లో ఏమని కాపురం చేస్తావు? తిండికీ గుడ్డకూ రోసి తిరుగాడుతుంటే పెంచుకొన్న మమతలు కించిత్తయినా సాయపడతాయా? చూచిన నలుగురూ శాస్త్రులుగారింట చెడబుట్టిందంటారు. ముందడుగు వేసినా లేచి వచ్చావనే నింద నీకెట్లాగూ తప్పదు....."

కళ్యాణి కళ్లల్లో నీళ్లు తిరిగాయి. అక్క ఒడిలో ముఖం దాచుకొనే లోగానే దుఃఖం పొర్లుకొచ్చింది.

"చిన్నా! నీవు చేసింది తప్పనికాదమ్మా! ఆతిథ్యం అర్హులకిస్తే బావుండునని మాత్రమే. ఎన్నోసార్లు చెప్పాలని, తీరా చెప్పిన తర్వాత చిన్నబుచ్చుకొంటావేమోనని సముగుతూ వచ్చాను. అతన్ని గురించి ఎన్నో కథలు విన్నాను. చదువు దప్ప సంస్కారం కన్పించడం లేదు. దుర్గుణాలన్నీ వున్నాయటఌ. నలుగురిలో మాత్రం 'నటన' ప్రదర్శిస్తాడు. దానికితోడు తండ్రి కసాయివాడు. సొంతంగా ఆలోచించుకోడానికి, చెప్పింది ఆలకించడానికి ఆ వంశం నోచుకోలేదు. పుట్టింటికి దూరమైన నీవు అత్తింటికి కూడా దూరమౌతావు. సమాజ దృష్టిలో మనకంటే తక్కువైనా సవర్ణం కాదని వాళ్లూ అంటారు. చులకనజేసి నిన్ను పలుపలువిధాల లోకులు కాకులై అంటూంటే నిమ్మకు నీరెత్తినట్లు


రాలిన పూలు
మన్నేపల్లి మహాలక్ష్మి

వింటూ తల వంచుకోవటమేందేగా, చెప్పు?"

పాట్ను ఎట్లాగున్నా మాటలు ములుకుల్లాగున్నాయి. అక్కమాటల్లో నిక్కమున్నప్పటికీ తునకమాత్రం వెంక్కాయలు. బెదరిన లేడి మాదిరి పెరట్లోకి పరుగుదీసింది కళ్యాణి.

నిజానిజాలు తెలిసికోవాలని అక్కమాటలు జల్లెడపడితే అందులో మిగిలిందేమీ లేదు. దుర్గుణాలంటూఉంటే ఒకసారైనా కనిపించవా? ఉంటేమాత్రం దిద్దుకుంటే సర్దుకుపోవా? మనుషులకు జడిసి మనసును హరించుకొంటామా? అలాగైతే ఆత్మ విశ్వాసమనేదాని కర్థమేముంది?

సాదిపాడి ఆలోచనలతో వడివడిగా ప్రొద్దు గ్రుంకింది. ద్వాదశి చందమామ నడినెత్తి కొచ్చాడు. సడీ చప్పుడూ కాకుండా అడుగులు తెల్పివేసుకొంటూ పెరట్లోని రాధామాధవం దగ్గరికొచ్చింది కళ్యాణి. స్వాతి చినుకును మ్రింగిన ముత్యపు చిప్పలాగా ఆమెను కౌగిట్లో బంధించాడు శేఖరం. పాలవెన్నెల పారాడే చెక్కిళ్ల నిమిరాడు. ముట్టుకొన్న మునివ్రేళ్లపై బొట బొటమన్నది కన్నీటి జాలు.

"కళ్యాణీ! ఏమైంది? విషయం తెలిసి ఎవరైనా ఏమన్నా అన్నారా? హసంపూసే నీ పెదవులు వణకడంగాని, చిలిపితనం చిందించే ఆ కళ్ల అశ్రుపూరితాలు కావడంగాని నేనెప్పుడూ చూడలేదు — అసలు చూడకూడదనే అనుకొన్నాను. ఏమైందో చెప్పవూ? హృదయాలు ఏనాడో పరచి పరిశీలించుకొన్నాం. ఇంకా మౌనం దేనికి, చెప్పు, కళ్యాణీ?" గుండెమీద తావేర్పరచుకొన్న మోమును తనవైపుకు త్రిప్పుకొంటూ అన్నాడు శేఖరం.

"మీరు చెప్పిన ఆశయాలకు, నా నిర్ణయానికు పెడర్థాలు చెప్పింది మా అక్క. కావాలని కాదన్నా ఆమె అన్నదానిలో సత్యం లేకపోలేదు. చెప్పింది విన్నప్పట్నుంచి గుండెలు ధిక్కుధిక్కుమంటున్నాయి....."

"మాకావా! నేనాడే చెప్పాను — గుండె నిబ్బరం లేకపోతే మనసులతోపాటు మనుషులం కూడా చెక్కలు ముక్కలై పోతామని. సరిగా నీవదే దోవలో వచ్చావిప్పుడు. ఏటి ఎదురీతకు, సంఘ సంస్కరణకు ఎంతో తేడావుంది. మొదటిది దుష్కరం, రెండవది కష్టతరం. ఈ పనిలో ఆలోచనేగాని ఆవేశంలేదు. చేయమన్న ప్రమాణాలన్నీ తాలినాడే చేశాను. ఇంకా మోసం జేస్తాననే భయమా? చేయదలిస్తే పెద్దింటి పిల్లవు, నీవే చెయ్యాలి."

"తాలిరోజులాగే అన్నిరోజులూ గడిస్తే బావుండేది. క్షమించరాని అపరాధం చేశానని అమ్మా నాన్నలకు కాకపోయినా అక్కకు తెలిసినా గాని నన్ను బ్రతకనిస్తుందా? వెలివేస్తే గాని తొంగేదేముందని మీస్థాయికి దిగివచ్చి తాళి గట్టమంటే చదువు పూర్తి కానిమ్మన్నారు. ఆ ముహూర్తంకూడా దాటి మూడు మాసాలైంది. ఈడొచ్చిన ఆడపిల్లను—యిన్నేళ్ల యింట్లో వుండనిస్తారా మా యిళ్లల్లో? వచ్చిన్న సంబంధాలు సందల కొలదున్నాయి. ఎన్నాళ్లీ దోబూచులు? తెలియనట్లు నటిస్తూ కంటికి రెప్పలా కాపాడుతున్నది మా అక్క. ఆమెకు కూడా యీ సంగతి అరవిడిచి చెప్పలేదు. నా నిర్ణయ మేనాడో చెప్పాను — మీ కులగోత్రాలతో నాకు పనిలేదు, మీరే నాకు కావాలి అని."

సాలోచనగా తల నిమురుతూ అన్నాడు శేఖరం: "దీనికి ఆలోచన, అనుమానం దేనికి, కళ్యాణీ? ఆదర్శంగా పెళ్లాడి హాయిగా జీవిద్దాం. అక్కతో మాట్లాడి మంచి రోజు చెప్పు. కన్యాకా పరమేశ్వరి ఎదుట నిన్ను నాదాన్నిగా చేసుకొంటాను. సరేనా?"

ఆనందంతో కళ్యాణి పెదవులు చిందరవందరలయ్యాయి. విచ్చిన కళ్లతో ముఖంలోకి చూసింది. అతని ముఖంలో ఏవో అశాంతి రంగులు చిమ్మ పోతున్నాయి.

"శేఖర్! ఏమిటి దాచుకొంటున్నావ్?" కళ్లల్లోకి చూస్తూ అంది.

"నీదగ్గర దాచటానికేముంది? కోర్కెలు తప్ప ఆలోచనలేవీ లేవు."

"హృదయంచేత అబద్ధమాడించడం భగవంతుడికి కూడా చేతగాదు. హృదయంలో మేసిన కలుకు ముఖంలో మెరసి తీరుతుంది. నాకు తెలుసు — యీ పల్లెటూరి రైతును బస్తీలో ఎలా ప్రదర్శించడమా అని ఆలోచిస్తున్నావు. అంతేనా?"

"అలా ఎన్నటికీ అనుకోకు, కళ్యాణీ! సంస్కారం కలదానివి. నీతో సంసారం చాలావేలిక. చందమామ నాటాలిపోయ్యాడు. మరి వెళ్దాం. ప్రొద్దు పొడవకముందే బావినీటి కొస్తావుగా?" వెక్కిళ్ల వాక్కు మ్రనీడల్లో లీనమైపోయాడు శేఖరం.

తీయని ఊహాలు కంటిమీద రెప్ప వెయ్యనీలేదు, కళ్యాణిని. తాను శ్రీమతి కాబోతూ ఉంది. చదువుకొన్నవాడూ, చక్కనివాడూ తన జీవిత భాగస్వామి. కోరుకున్నవాడే తాళిగట్టే భాగ్యం ఎందరికుంటుంది ప్రపంచంలో! ఆశయానికి హాస్యం, పెళ్లికి కులం పెద్ద ప్రతిబంధకంగా గణించాలా? మగడి మురిపెంలో కష్టసుఖాలకు భేదంకూడా తెలియదని పిన్నిగారి శారద ఎన్నో సార్లు చెప్పింది. దాగుడుమూతలు, ఎగుడు దిగుడు జీవితంగతించి విశాల జీవితం వస్తుంది.

ఆలోచనలనుండి విదికిన ఆనందంతో ఒక్క గంతులో వెళ్లి అక్కను లేపి గబగబా రాధామాధవం దగ్గరకు గుంజుకుపోయింది కళ్యాణి. చేరెడంత కళ్లు చేసుకొని చెప్పలేనంత సంతోషంతో అక్కను ఉక్కిరిబిక్కిరి చేస్తూ చెప్పుకుపోయింది.

"ఆయన మంచిరోజు చూడమన్నారక్కా! సంసారానికి చదువక్కర్లేదు,సంస్కారంచాలన్నారు. మంచిరోజు చూడడంతోపాటు ఏమేమికావాలో ఎంచుకోవడంకూడా నావంతు కదూ? మన శారద మెళ్లోని మంగళసూత్రం లాంటిదే—

అండపంపాల
స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్ర సామగ్రి
అతి తక్కువ ధరలో లభించును.
★ రవిస్టోర్సు ★
వెలకం హోటల్ ప్రక్క
గవర్నర్‌పేట సెంటర్, విజయవాడ—2.
NAVIN.

మీరు వైద్యవృత్తి చేస్తున్నారా?
అయితే మీ పేరు వెంటనే రిజిష్టరు చేయించుకోండి!
ఆయుర్వేద & హోమియోపతి
"డిప్లొమా"
పరీక్షలకు ప్రైవేటుగా కూర్చుండు అవకాశము గలదు.
పరీక్ష నియమావళి & పాఠ్య ప్రణాళిక & అప్లికేషను:
వెల : రెండు రూపాయలు.
వివరములకు :
రామకృష్ణ మెడికల్ బోర్డు
(రిజిష్టర్డు)
నల్లకుంట్ల—హైదరాబాదు—20.

H. S. C. పరీక్షలలో
మంచి పుస్తకము కొని కృతార్థులవండి.
H.S.C. Notes On Elementary Mathematics
అను లెక్కల నోట్సు తొమ్మిది పరీక్ష పత్రములకు సమాధానాలు వివరముగా తయారు చేయబడినవి. ఈ పుస్తకము S.S.L.C., ఆంధ్ర మెట్రిక్ విద్యార్థులకు కూడ ఉత్తమమైనది. విద్యార్థులు తప్పక మీ పెద్దలను అడిగి, పుస్తకము వెల రు. 3 లు, పోస్టేజి 0—75 న. పై., నేడే పంపి, ఈ పుస్తకము పొందండి. ఈ పుస్తకము హైస్కూలు విద్యార్థులకు ఉపయోగకారి అని పెద్దవారు గ్రహించి, వారివారి విద్యార్థులకు కొని ఇవ్వతగినది.
Published by the
PURNA & COMPANY
పుస్తకము దొరకు చోట్లు
THE SWARAJ BOOK DEPOT
Lakdi-ka-Pool; Hyderabad-4 A.P.
(Best Commission for Agents)



ఉత్సాహానికి
హుషారుకు
కారణం!
రాగోటైన్




ఈ పుష్టికరమైన ఆహార పానీయమును
మీరుకూడా పుచ్చుకొని యెల్లప్పుడు
ఉత్సాహంగా వుండండి!!


ఫైన్ కెమికల్ వర్క్సు,
పి. బి. 71, మైసూరు-4



తక్కువ ఖర్చుతో మీ వ్యవసాయాభివృద్ధికి
వ్యాపారాభివృద్ధికి
ప్రపంచ ప్రఖ్యాతిగాంచి, సాటిలేని మేటియని ఆంధ్ర రైతాంగ
మన్నన లందుకొనుచున్న

"హిందుస్థాన్ 42 H.P."
సూపర్ డీజల్ ట్రాక్టర్లు

★ మెట్ట దుక్కులకు
★ దుప్ప నూర్పులకు
★ నీరు తోడుటకు
★ సరుకు రవాణాకు



చాల ఉపయోగకరమైనవి.
ఇబ్బంది లేక అతి సౌలభ్యంగాను
తృప్తికరముగాను పని చేయును.
ఇదియే యీ ట్రాక్టర్ల విశిష్టత

మావద్ద రెడీస్టాకు నుండి లభించగలవు.
జెటారు ట్రాక్టర్ల స్పేరు పార్టులు కూడ మావద్ద ఎల్లప్పుడు దొరుకును.
వివరములకు

శ్రీ భాస్కర ఆటోమోబైల్స్ & జనరల్ ఏజన్సీస్
"శ్రీ రామదాస్ బిల్డింగ్స్", పోస్టు బాక్సు నెం. 42, సుభాస్ రోడ్,
Phone: 329 or 60 కాకినాడ Grams: "GREEN"


# రాలినపూలు

అచ్చం అలాంటిదే—కావాలి. పిన్నిగారి ఆడపడుచు వూరినుండొస్తూ కట్టుకొచ్చిన పట్టుచీర లాంటిది కొనుక్కుంటాను. నగలెన్నో వున్నాయి కొత్తవక్కర్లేదులే! దూరాభారం కాబట్టి పుట్టింటి బట్టలన్నీ పట్టుకెళ్తాను. ఇంకా కావలసినవేమిటి నువ్వూ చెప్పక్కా!"

పిచ్చి ఊహలు విని పెదవి విరిచినా మీనాక్షిలో చలనంలేదు. ఆకస్మిక పరిణామానికి బిత్తరపోయింది. చీకట్లో చెమ్మగిల్లిన కళ్లను కళ్యాణి గమనించలేదు. యథాలాపంగా చందమామకేసి చూస్తూ అంది:

"అక్కా! చంద్రు డెలా మెరసిపోతున్నాడో చూడు! కిరణపుంజాన్ని హరించుకొంటున్నా అతని అందం తరగడం లేదు."

చెల్లెలి అమాయకత్వాన్నరికట్టే ఉపాయమే తోచలేదు. పాటిమట్టిలోని చెదల పుట్టలాగ మీనాక్షి గుండెల్లో దుఃఖం పెరిగిపోయింది. ఆపుకోలేక కౌగిట్లోని కళ్యాణిని కన్నీటితో ముంచెత్తింది. పక్షుల కిలకిలలు వినిపించేవరకు అక్క ఎక్కిళ్ళు వింటూనే ఉంది కళ్యాణి.

బరువైన హృదయంతో గాద్గదికంగా అంది మీనాక్షి: "చిన్నా! అక్కను చెల్లిని, అన్నా తమ్ముళ్లను, అమ్మానాన్నలను మరచి వెళ్లి పోవాలనే నిర్ణయించుకొన్నావా? మంచీ చెడ్డలతో పాటు 'మనిషి' 'మమత' లను కూడా తోసి పుచ్చావా? ఉగ్గుపాల నాటినుండి నిగ్గు దేలేవరకు నీ చుట్టూ వున్న మేము గుర్తే రావడంలేదా నీకు? లోకం తెలియనిదానివి సుడిగాలికి, జడివానకు ఏమని తట్టుకోగలవు? గడపదాటితే నీ పరిస్థితి రాలినపువ్వు పరిస్థితే అవుతుంది. తెలిసినవాడే మందలించకపోవడం నాదే పొరపాటు. అన్నీ ఒనగూడని కాలంలో నీ జీవితంలో ఆమని సాగింది. ఫలిస్తుందో లేక విషమిస్తుందో అని భయంగా వుందమ్మా!"

ఎప్పటిలాగే అప్పుడూ మౌనముద్ర దాల్చింది కళ్యాణి. భుజాలు పట్టి కదుపుతూ "చిన్నా! ఏమంటావు?" అంది మీనాక్షి.

తలవాల్చి, బొటనవ్రేలితో నేల రాస్తున్న కళ్యాణి కంఠం నిండుగా ధ్వనించింది: "మంచి రోజు చూడక్కా!"

ఒక్క క్షణం ఆగలేకపోయింది మీనాక్షి. లోనికెళ్లటానికి గిరుక్కున వెనక్కు తిరిగింది. ఆమె గుండె లాగిపోయ్యాయి. తులసికోట వద్ద నిల్చొని అమ్మా, నాన్నా తమవంకే చూస్తు న్నారు.

వేసిన అడుగు వెనక్కు తీసికొని కళ్యాణి కుడిచేతిని బలవంతంగా పట్టి లోనికి తీసికెళ్లింది.

ఒడుదుడుకులు లేకుండా ఒక వారం రోజులు గడిచాయి. కోరినవన్నీ ఒక్కొక్కటే చేర్చి పెట్టుకొంది కళ్యాణి. పక్కవాళ్లకు తెలియ

కుండా అక్కాచెల్లెళ్ల పరిస్థితులన్నీ చక్కబెట్టుకున్నారు. ఒకటి రెండు సార్లు పట్నమెళ్లొచ్చాడు శేఖర్.

ఆరోజు శుక్రవారం. తొమ్మిది గంటలకు ముహూర్తం.

వెండి పూలబుట్టనిండా పూలూ, పండ్లూ, పసుపూ, కుంకుమా అమర్చుకొంది. అడుగున దంతపు భరిణెలో మంగళసూత్రం, కానుల పేరు దాచుకొంది. వెండి భరిణె, రవ్వల పెళ్లెము కాగితంలో పెట్టి పూలడుగున వేసుకొంది. ప్లాస్టిక్ సంచినిండా కావలసిన బట్టలు సర్ది పైన పట్టుచీర కప్పింది.

ముహూర్తం కొరకు ముస్తాబై నిలువుటద్దం ముందు నీడలుచూచుకోటానికి నిల్చొంది. కంటిపాపల్లో కాంక్ష, చెక్కిళ్లమీద వయసు, హృదయంలో తొందర కొట్టవచ్చినట్లు కనిపించాయి. నడక తడవవుతుందేమో పరుగెత్తమంది హృదయం. గిరుక్కున వెనక్కు తిరిగింది.

అక్క చెక్కిళ్లు కన్నీటితో నానిపోతున్నాయి. మెళ్లోని చంద్రహారం, రెండుపేటల గొలుసు తీసి చెల్లెలి మెడలో వేసింది. వెంకటేశ్వరుని చిత్తరువు ఉండే ఉంగరాన్ని చిటికెన వ్రేలికి తొడిగింది. కాగితంలో మడిచిన డబ్బు పొట్లం పూల అడుగున దంతపు భరిణె దగ్గర దాచింది.

ఇన్నిచేస్తున్నా మీనాక్షి కన్నీటిజాలు ఆగలేదు. పెదవులు కంపించి పోతున్నాయి. కళ్యాణి హృదయం కరిగిపోయింది. అమాయికంగా తప్పితే ఏనాడూ తాను బాధపడి కన్నీరు కార్చలేదు. తనుదప్ప అన్యులు తన ఆలోచనల్లో కన్పడూ లేదు. అక్కను చూచిన హృదయం ఆవేదనతో ఆక్రోశించింది. పరితాపమంటే ఏమిటో తొలిసారిగా చవిజూచింది.

"చిన్నా!" దగ్గరకు రమ్మన్నట్లు ఉచ్చరించింది మీన. "నీవనికి ఫలితాన్ని తోబుట్టువులం ఇద్దరం అనుభవించ బోతున్నాం! పోనీ, నీవైనా సుఖంగా వుంటే అంతే చాలు. నిన్ను వదులుకోవడం కంటే నన్ను మ్రింగేసే బాధ మరొకటిలేదు. చిన్నతనం—చిలిపితనం —మొండితనం— మూర్ఖత్వం దప్ప యీనాటికి ఆలోచించి ఎరుగవు. ఇక నిన్ను నీవే సముదాయించు కోవాలి. ఆవేశంతోపాటు అనుభవం కూడా నీదే."

కళ్యాణి చూపుల్లో బాధలు ప్రతిఫలించాయి. బరువెక్కిన గుండెలనుండి పెకలించినా ఒక్క మాట వెలికిరాలేదు. పైకి చూస్తున్న రెప్పలు అంచెలంచెలుగా క్రిందకు దిగిపొయ్యాయి. పట్టుపైట కప్పుకొని వంగి అక్క పాదాలకు నమస్కరించింది.

ఇంట్లో ఆలయానికని చెప్పి పూలు, బట్టలు తీసుకొని అక్కాచెల్లెళ్లు బయలుదేరారు. మాటలు లేక మీనాక్షి, రాక కళ్యాణి మౌనంగా గోపురద్వారం వరకు నడిచారు. చేతిలోని ప్లాస్టిక్ సంచిని చెల్లెలి చేతికిచ్చింది మీనాక్షి.

"అనుకొన్న ప్రకారం అమ్మా నాన్నలకు చెబుతాను. ఇక చెప్పవలసిందేముంది? జీవితం జాగ్రత్త!" నోటిలో కొంగు గ్రుక్కుకొని వెనుదిరిగింది మీనాక్షి.

'అక్కకాదు— అమ్మ, ఆత్మను ఊరడించే ఆదరము, అనురాగము, జీవితం భయపడే ఎండా వానలకు గొడుగు.' అప్రయత్నంగా పొయ్యే అక్కనుజూచి వచ్చిన మాటలవి. మాటలు పూర్తి కాగానే మనసింటికి వెళ్లింది. మిన్నగా జూచిన అమ్మానాన్నలు, ఆడించి ఆడుకొనే చెల్లీ తమ్ముళ్లు, గుమ్మంలోంచే 'చిన్నా' అని కేకపెట్టే అన్న, బాధపడ్డ మనసుకు సేదదీర్చే రాధామాధవం, జీవితంలోని తీపి, చేదులను గూర్చి తీరిగ్గా చెప్పే పిన్నిగారి శారద—తనను చుట్టుముట్టారు. 'నీ స్వార్థం కొరకు సమష్టి సంతోషాన్ని హరించేశావా?' అన్నారు. అమ్మ కన్నీరు మున్నీరుగా రోదించింది. పరువు పోయిందంటూ నాన్న మంచమెక్కాడు. ఎంతో ఉన్నతంగా కనిపించే ఇల్లు వెలవెలబోయింది. శాస్త్రులుగారింటి సంబంధంకొరకు వందల మైళ్లనుంచి వచ్చే వెల్లువకు అడ్డు కట్టబడింది. నీరులేని మొక్కల్లాగా తీపిలేని అక్కాచెల్లెళ్ల జీవితాలు వసివాడి పొయ్యాయి. పండగలూ, పబ్బాలూ ఆయింటిని వెలివేశాయి. దీపాలతోపాటు ఆత్మల్లోని ఆనందాన్ని కూడా వెలిగించే దీపావళి కనుమరుగైపోయింది. పూల కుండికల్లోని మట్టి బీటలు వారింది. తులసికోట మొదట్లో వానసీళ్లు మడ్డికట్టాయి. నిత్యమూ పూలమున్కలో ఉండే పాలరాతి కృష్ణ విగ్రహం మట్టి చారలతో నిండిపోయింది.

చూపులను తప్పించుకొని మలుపు తిరిగింది మీనాక్షి. కళ్యాణి హృదయం దీర్ఘంగా నిట్టూర్చింది. గ్రుడ్లను కమ్మిన నీటిని రెప్పలతో తుడుచుకొని వెనుదిరిగేటప్పటికి ధ్వజస్తంభం దగ్గర శేఖరం. తెల్లని ధోవతి, సిల్కులాల్చీతో— రేగిన ముంగురులు— మునిపెదాల మీది చిరునవ్వు— కొంటెతనం మోసుకొస్తున్న క్రీగంటి చూపులు—చక్కని విగ్రహం నిండుగా కనిపించాడు. కలవరపడ్డ మనసు కళకళ్లాడింది.

జీవితంలో ఒక మలుపు. మనసులో ఒక పలవరింత. తార స్థాయిలో మేళవించిన రాగం, అనురాగం.

'ఏనాడో!' అనుకొన్నది ఈనాడే ఎదురౌతున్నది. ఎన్నో తలపుల కన్నె ప్రాయానికి ఒక ఘడియలో ఉద్వాసన.

సిగ్గు కప్పిన శరీరాన్ని కాళ్లు కదుపుకు పొయ్యాయి. ప్రాకుతూ సాగిన చూపు అతని పాదాల చుట్టూ పారాడింది. చేతిలోని వస్తువులు ధ్వజస్తంభపు మొదటపెట్టి పాదాలంటి నమస్కరించ బోయింది.

వెనుకకు జరిగి కళ్యాణిని పైకిలేపుతూ అన్నాడు శేఖరం: "కళ్యాణీ! నీవు తాకి సేవించవలసిన పాదాలు కావివి."

"శేఖర్!" బెదరిన గుండెలు చిక్కపట్టుకొంది కళ్యాణి.

"అవును, కళ్యాణీ. ప్రతి పవిత్ర వస్తువుకూ ఒక ప్రత్యేక స్థలం ఉండి తీరుతుంది. పట్టు ఉడుపులో దైవదర్శనాని కొచ్చావు. నన్నంటి నీవంటు పడవద్దు."

"శేఖర్! ఏమిటీ వివరీతం! ఆ దేవత సమక్షంలో వాద్యైవంగా నిన్ను స్వీకరిద్దామనేగా వచ్చాను? తెచ్చుకొన్న మాంగల్యం నీచేతులతో కట్టించుకొని కన్యకాపరమేశ్వరి ఆశీస్సులు పొందాలని వచ్చాను."

"మాంగల్యం తెచ్చావా? తెమ్మని చెప్పలేదుగా, నేను?" ఆశ్చర్యపోతూ అన్నాడు శేఖర్.

"నాకిష్టమైనట్లుగా చేయించి తెచ్చుకొన్నాను. ఎవరు తెచ్చినా ఫలితమొకటేగా?"

"సాహసించావనే చెప్పాలి, కళ్యాణీ! అయినా



పొలానికి

చిత్రం—టి. ఆనంద్ (కాకినాడ)

సీతారాముల ఎదుట పెళ్లిగాని కన్యకాపరమేశ్వరి గుళ్లోనా? మాటువి మురిసిపొయ్యామనుకొన్నాగాని ఇంత తతంగంతో తరలివస్తావనుకోలేదు."

"పెళ్లంటే సరసమా, శేఖర్! ఈపాటికి అక్క చెప్పేవుంటుందింట్లో. ఎంత రభసగా వుందో, అక్క పరిస్థితెలావుందో అని భయంగా వుంది."

"నిజమా, కళ్యాణీ!"

శేఖరం నిలువెల్లా కంపించి పొయ్యాడు. ముచ్చెమటలతో ఆపాదమస్తకం తడిసిపోయింది.

"నీ ఉడుకింపు నాకు ఉద్రేకాడులాగుంది. సమయాసమయాలు తెలుగకుండా వేళాకోళాలాడుతున్నావు! నాకు భయమేస్తుంది. సరిగా మాట్లాడు, శేఖర్!" ఉక్కిరిబిక్కిరై పోతూ శేఖరాన్ని